దోమల నిర్మూలనతో డెంగ్యూకు అడ్డుకట్ట

డెంగ్యూపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, జూలై 5 : దోమల నిర్మూలనతో డెంగ్యూ రాకుండా అడ్డుకట్ట వేయవచ్చని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం పరిగి మున్సిపాలిటీలోని 3వ వార్డులో డెంగ్యూపై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతోపాటు మురికికాలువలలో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. నిలువ ఉండే నీటిలోనే దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. దోమల నిర్మూలనతో డెంగ్యూకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయవచ్చని చెప్పారు. పాత సామగ్రిలో వర్షపు నీరు నిలువకుండా ఎప్పటికప్పుడు పారబోయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో దోమల నిర్మూలన సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్ వేముల కిరణ్‌కుమార్, కో-ఆప్షన్ సభ్యులు ముజమీల్, వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బొంరాస్‌పేట, జూలై 5: మండలంలోని సూర్యానాయక్‌తండాకు చెందిన వినోద్‌కు సీఎం ఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. లక్ష ఆర్థిక సహాయం చెక్కును, మరో ఇద్దరికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు సంతోష్, నాయకులు రాములు, మోత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములు కాపాడాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు

పెద్దేముల్, జూలై 5 : తట్టేపల్లి పరీవాహక ప్రాంతంలో ఉన్న శ్రీ అంబు రామేశ్వర దేవాలయ పరిధిలో ఉన్న భూములను కాపాడాలని శుక్రవా రం మండల తహసీల్దార్ కె.కిషన్‌ను ఆలయ కమిటీ పాలక వర్గ సభ్యు లు, తట్టేపల్లి ప్రాంత వాసులు కోరారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తట్టేపల్లి గ్రామ శివారు సర్వేనంబర్ 265/1లో 35 గుంటలు,265/2లో35 గుంటలు,265/3లో 35 గుంటలు, 265/4 లో 35 గుంటలు,265/5లో 35 గుంటలు మొత్తం నాలుగు ఎకరాల 15 గుంటల భూమి అంబురామేశ్వర ఆలయ పరిధిలో ఉన్నదన్నారు. ఈ భూమిని నరోత్తం రావు, శంకర్‌రావు కులకర్ణిలు తమ పేరుమీద పట్టా చేసుకోవడానికి పైరవీ చేస్తున్నారని అందులో ఇంకా విశ్వేశ్వరావు, దామోదర్ రావు, పురుషోత్తం రావు పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయమై తహసీల్దార్ కిషన్ వివరణ ఇస్తూ తట్టేపల్లి సర్వేనంబర్ 265లో గల భూమిలో అంబురామేశ్వర ఆలయం నిర్మాణం ఉందని, అక్కడ ప్రతిఏటా జాతర ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. మిస్సింగ్ సర్వేనంబర్‌లో 35 గుంటల భూమికి నరోత్తంరావు అనే వ్యక్తి అప్లై చేసుకోగా అక్కడ పడావు భూమి ఉన్నందున దరఖాస్తును తిరస్కరించామన్నారు. కార్యక్రమంలో అంబురామేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, వైస్ చైర్మన్ సందీప్, కార్యదర్శులు అంజయ్య, శంకర్, నారాయణ గౌడ్, నర్సింహులు, కిష్టప్ప, అంజప్ప, రాములు, జాదవ్ నరేశ్, మొయిజొద్దీన్, ఫారూక్, ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం..

బొంరాస్‌పేట, జూలై 5 : దుద్యాల జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో పాఠశాల నుంచి నెహ్రూచవాన్, శిల్పశ్రీ, శ్రీకాంత్, వెంకటయ్య, అనిల్‌కుమార్‌లను జీహెచ్ఎం విజయరామారావు, ఉపాధ్యాయులు మల్లప్ప, సుధాకర్‌రావు, రవీందర్‌గౌడ్, రాములు, విద్యార్థులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బదిలీపై వెళ్తుండడంతో విద్యార్థులు వారికి పాదాభివందనం చేసి భావోద్వేగానికి గురయ్యారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ఆందోళ న వద్దు

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ పల్వాన్‌కుమార్
- పాఠశాలలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు

దవాఖానలో బాలుడిని పరామర్శిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, జూలై 5 : విద్యార్థుల ఆరోగ్యంపై ఆందోళన వద్దని, తల్లిదండ్రులు ఎవరూ భయపడాల్సిన అవస రం లేదని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని సమాచారం రావడంతో కలెక్టర్ ప్రతీక్‌జైన్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరా మర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలకు వెళ్లి అక్కడ పరిసరాలను పరి శీలించారు. కిచెన్ హాల్, మరుగుదొడ్లు అన్ని పరిశీలించిన అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పాఠశాలలో కొన్ని మరమ్మతులు, చేయాల్సి ఉందని, మరుగుదొడ్లు బాగు చేయాల్సి ఉందన్నారు. నలుగురు విద్యార్థులు ఒక మంచం పడుకుంటున్నారని, కొత్త మంచాలు తెస్తామని తెలిపారు. వార్డెన్ లేదని ఒక ప్రిన్సిపాల్ ఉండడంతో కొంత ఇబ్బందిగా ఉందన్నారు. స్పీకర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు రమేశ్, కిషన్ నాయక్, రాంచంద్రారెడ్డి ఉన్నారు.

ఇదిలా వుండగా గురుకుల బాలుర పాఠశాలను వికారాబాద్ డీఎంహెచ్‌వో డాక్టర్ పల్వాన్‌కుమార్ సందర్శించారు. జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన తమ బృందంతో రెసిడెన్షియల్ స్కూల్ లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశా రు. అస్వస్థతకు గురైనట్లు లక్షణాలు ఉన్న విద్యార్థులకు చికిత్స చేశారు. జిల్లా వైద్యా, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్‌కుమార్ సందర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి స్కూల్ ప్రిన్సిపాల్ కు తెలియజేశారు. తాగు నీరు, ఆహారం కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సిబ్బందికి ఎవరికైనా అనారోగ్యం ఉన్నట్లయితే తగ్గేంత వరకు విధు లకు దూరంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులు పూర్తిగా కోలుకు నేంతవరకు మెడికల్ క్యాంపు కొనసాగుతుందని తెలిపారు.

విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు పంపిణీ



పెద్దేముల్, జూలై 5: మండల పరిధిలోని చైతన్య నగర్ ట్రైబల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ బ్యాగులు, మ్యాట్లు, చెప్పులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంకిత ఫౌండేషన్ జిల్లా అధికారి ప్రకాశ్, ఎంపీవో రమేశ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఫౌండేషన్ సిబ్బంది నర్సింహులు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, మొగులప్ప, డీలర్ లాలప్ప, సీఆర్పీ సుధీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దోమ: దోమ మండల పరిధిలోని గొట్లచెల్క తండా గ్రామ పంచాయతీ అనుబంధ తండా అయిన మెట్టుగడ్డ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రకాశ్ చేతుల మీదుగా విద్యార్థులకు మ్యాట్స్, పాదర క్షలు, స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ సంస్థ ప్రతినిధి శ్రీశైలం, గిరి, ఉపాధ్యాయుడు రాకేశ్ పాల్గొన్నారు.

తూము మరమ్మతులు పూర్తి చేసి

పంటలకు నీరు అందిస్తాం

యాలాల, జూలై 5: తూము మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సీఈ ధర్మ, ఎస్ఈ రంగారెడ్డి, ఈఈ సుందర్, డీఈఈ కృష్ణయ్య, ఏఈ నవీన్‌లతో కలిసి మండల పరిధిలోని జుంటుపల్లి ప్రాజెక్టును పరిశీలించారు. తూము మరమ్మతు పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్నేండ్లుగా జుంటుపల్లి, కోట్‌పల్లి ప్రాజెక్టులు నిరాదరణకు గురయ్యాయన్నారు. గతంలో 5400 ఎకరాలకు నీరు అందించే జుంటుపల్లి ప్రాజెక్టు నేడు 2000 ఎకరాలకు నీటిని అందించ లేని దుస్థితిలో ఉందన్నారు.దివంగత మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి హయాంలో జుంటుపల్లి , కోట్‌పల్లి ప్రాజెక్టులు నిర్మాణం చేసినట్లు గుర్తుచేశారు. త్వరితగతిన తూము మరమ్మతు పనులను పూర్తి చేసి రైతుల కండ్లల్లో ఆనందం నింపుతామన్నారు. గతంలో రెండు పంటలకు నీరు అందించే ఈ ప్రాజెక్టు నేడు ఒక్క పంటకు కూడా నీటిని అందించలేని దుర్భర స్థితిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పెద్దేముల్ జడ్పీటీసీ ధారాసింగ్, యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప, నాయకులు కరణం పురుషోత్తమరావు, అక్బర్‌బాబా, భీమప్ప, హన్మంతు, మహిపాల్ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

సదరం క్యాంపునకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

దోమ, జూలై 5: దివ్యాంగులు సదరం క్యాంపునకు స్లాట్ బుకింగ్ చేసుకొని క్యాంపునకు హాజరయ్యే తేదీలను పొందాలని ఏపీఎం సురేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్యాంపునకు హాజరు కావాలనుకునే దివ్యాంగులు శనివారం ఉదయం 11 గంటలకు మీసేవా కేంద్రాల్లో స్లాట్స్ బుకింగ్ చేసుకోవలసి ఉంటుంద న్నా రు. స్లాట్ బుక్ చేసుకున్నవారు ఈ నెల 12, 23, 24, 30, 31 తేదీల్లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపు నకు అంగవైకల్యం, బుద్ధిమాంద్యం చెవుడు, మూగ వారు హాజరు కావాలని 09, 16,19, 25వ తేదీలలో వికారాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించే క్యాంపునకు అంగవైకల్యం, అంధులు హాజరు కావలసి ఉంటుందని తెలిపారు.

ఏర్పుమళ్లలో దొంగల హల్‌చల్

- 20 తులాల బంగారం, రూ.6 లక్షల నగదు అపహరణ
- తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా..



రమేశ్ ఇంట్లోని బీరువా తాళాలు పగులగొట్టి తెరిచిన దృశ్యం. పరిశీలిస్తున్న వేలిముద్రల నిపుణులు, పోలీసులు

బొంరాస్‌పేట, జూలై 5 : మండలంలోని ఏర్పుమళ్లలో గురువారం రాత్రి దొంగలు రెచ్చిపోయారు. తాళం వేసిన ఇండ్లనే లక్ష్యంగా చేసు కుని యథేచ్ఛగా దొంగతనాలకు పాల్పడ్డారు. ఏడు ఇండ్లల్లో తాళాలు పగులగొట్టి బీరువాలలో దాచిన బంగారం, నగదును ఎత్తుకెళ్లారు. ఏడు ఇండ్లలో కలిపి 20 తులాల బంగారం, రూ.6 లక్షల నగదు అప హరించారు. ఇండ్లలోని వస్తువులను చిందర వందర చేశారు. శుక్రవా రం బాధితులు ఒకరి తరువాత ఒకరు ఇండ్లను తెరిచి చూడగా దొంగ తనం విషయం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన వార్ల రమేశ్ ఇంట్లో బీరువాలో దాచిన 10 తులాల బంగారం, రూ.4 లక్షల నగదు ను ఎత్తుకెళ్లారు. గోనెల నర్సమ్మ ఇంట్లో రెండున్నర తులాల బంగారు నాను, రూ.50 వేల నగదు, బుడగజంగం మాసప్ప ఇంట్లో రూ.11 వేల నగదు, బువ్వమ్మ ఇంట్లో రూ.90 వేల నగదు, బాపల్లి హన్మంతు ఇంట్లో మూడు తులాల బంగారం, అర కిలో వెండి, కోస్గి అంజమ్మ ఇంట్లో రెండు తులాల పుస్తెలతాడు, రూ.4 వేలు నగదు, నట్టల వెంకటమ్మ ఇంట్లో రెండున్నర తులాల బంగారు గొలుసు, అర తులం కమ్మల బుట్టాలను దొంగలు ఎత్తుకెళ్లారు. వీరంతా ఇండ్లకు తాళాలు వేసి బంధువుల వద్దకు వెళ్లినట్లు తెలిసింది. దొంగలు ఈ విషయాన్ని పసిగట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. బాధితులు పోలీసులకు సమాచా రం అందించడంతో కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఏఎస్ఐ కమాల్‌రెడ్డి చోరీలకు గురైన ఇళ్లను పరిశీలించారు. వేలి ముద్రల నిపుణులు వచ్చి ఆధారాలను సేకరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు.

ఇంటికి తాళం వేయాలంటేనే భయం

మండలంలో ఇటీవల దొంగతనాలు బాగా పెరిగాయి. తాళం వేసిఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్ప డుతున్నారు. గత కొన్ని రోజుల కిందట బొంరాస్‌పేట, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో దొంగలు బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులు రాత్రి పూట గస్తీ తిరుగుతున్నా దొంగతనాలు మాత్రం ఆగడం లేదు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. రాత్రిపూట పోలీ సు గస్తీని మరింత పెంచి దొంగ తనాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆలయాల నిర్మాణాలకు విరాళాలు..

మర్పల్లి, జూలై 5: మండలంలోని పట్లూర్ గ్రామంలో పునర్నిర్మిస్తున్న ఆలయాల నిర్మాణాలకు గ్రామానికి చెందిన శ్రీశైలం (జ్ఞానేశ్వర్ ద్వారా) రూ.51 వేలు, బాబురావు రూ.10 వేలు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అశోక్, లక్ష్మయ్య, అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : మున్సిపల్ చైర్ పర్సన్

వికారాబాద్, జూలై 5 : మహిళలు ఆర్థికంగా ఎదగాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని 31వ వార్డు శివరాం నగర్ కాలనీలో నిర్మన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ మాలే గాయత్రీ లక్ష్మణ్ ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ శిక్షణ పొందిన 80 మంది మహిళలకు చైర్ పర్సన్ శిక్షణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందర్ నాయక్, నాయకులు మాలే లక్ష్మణ్, కోఆర్డినేటర్ రిత్విత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లు ఇవ్వకపోవడం దుర్మార్గం

బంట్వారం (కోట్‌పల్లి), జూలై 5: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు సమయానికి పింఛన్లు ఇవ్వకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ మండల నాయకుడు శివరాజ్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఆసరా పింఛన్లను సకాలంలో అందించేందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం నెలలు గడిచినా ఫించన్‌లు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు.

వికారాబాద్, జూలై 5 : వికారాబాద్ మండలం కోటాలగూడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం, పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములునాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళకు లిఫ్ట్ ఇచ్చినందుకు యువకుడిపై దాడి

బాధితుడిని పరామర్శించిన నేతలు

వికారాబాద్, జూలై 5 : లిఫ్ట్ అడిగిన మహిళకు సహాయం చేసిన పాపానికి యువకుడిపై దాడి చేయడం సరికాదని, దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని బీజేవైఎం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్‌రెడ్డి, బీజేపీ వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్ల నందు తెలిపారు. గత మూడు రోజుల క్రితం జరిగిన సంఘటనకు స్పందించి బాధితుడ్ని బీజేపీ నాయకులు శుక్రవారం జిల్లా కేంద్రంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మూడు రోజుల క్రితం ఓ మహిళ లిఫ్ట్ అడగగా సాయం చేస్తే అది చూసిన కొందరు యువకులు బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారని తెలిపారు. బాధిత యువకుడు నర్సింహులుకు న్యాయం జరగాలంటే దాడిచేసిన ఆరుగురిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16K to 18K ఏజెంట్ కమీషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No. 213 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
G. Kavitha and others ... Opponents
To NOTICE
1) G.Kavitha, S/o V. Bharath Kumar, Aged: 37 years, Occ: Business, R/o H.No.2-330, B.C Colony, Mujahidpur (V), Kulakcherla (M), Ranga Reddy (D).
2) V.Barath Kumar, S/o V. Kistaiah, Aged: 40 years, Occ: School Assistent O/o. Z.P.H.S, Mogiligida (V), Shadnagar (M), Rangareddy(D). R/o H.NO.22-63/1, Rallaguda (V), Shamshabad (M), Rangareddy (D)
3) M. Ramulu S/o M. Gopal, Aged: 48 years, Occ: Teacher, O/o Z.P.H.S Dama (V&m), Vikarabad (D), R/o H.No.1-76, Parvathapoor (V), Kondurg (M), Rangareddy Dist.
4) G. Brahma Chary S/o G. Narayana, Aged : 57 years, Occ: Pro. Sri Bhavani Traders, R/o H.No.8-8/1, Srinagar Colony, Shadnagar (V&M), Rangareddy Dist.
5) B. Narsimulu S/o B. Ananthaiah, Aged 42 years, Occ: Junior Asst., O/o M.P.D.O Office at Khampet (V&M), Rangareddy (D), R/o H.No.2-107, Chanvelly (V), Chevella. (M), Rangareddy (D). -Opponents
Claim for Recovery of Rs.6,84,049/- (Rupees Six Lakhs Eighty four Thousand and fourty nine only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-07-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

బీజేవైఎం ఆందోళ నలు..

వికారాబాద్, జూలై 5: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీజేవైఎం జిల్లా అధ్య క్షుడు చరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ కోఆర్డినేటర్ వడ్ల నందు, జిల్లా అధ్యక్షుడు చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వికలాంగులకు మద్దతుగా నిలుస్తూ దివ్యాంగుల హక్కుల కోసం నిర్వహించిన ధర్నా కార్య క్రమంలో పాల్గొని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానందరెడ్డి, రొంపల్లి ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ బుచ్చిరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్, సాయి, వెంకట్, నరేందర్ రెడ్డి, అశోక్, వెంకట్ యువ నాయకులు పాల్గొన్నారు.

పూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అడిగితే పోలీసులు అరెస్టులు చేయడం ఏంటని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కంకల్ రవీందర్ ప్రశ్నించారు. బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం పూడూరు మండల పరిధిలోని నిరుద్యోగ సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా కంకల్ రవీందర్, కన్నయ్యోల్ల రాజు, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మనోహర్ లను ఉదయం ఇంట్లో ఉండగానే చన్గోముల్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

ధారూరు, జూలై 5: వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ధారూరు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎబ్బనూరు గ్రామంలో ఎస్సీ నారాయణరెడ్డి ఆదేశానుసారం పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం చలన చిత్రంతో అవగాహన కల్పించారు.

పంచాయతీ కార్యదర్శిగా యశ్వంత్..

పెద్దేముల్, జూలై 5 : పెద్దేముల్ మేజర్ గ్రామ పంచాయతీ నూతన పంచాయతీ కార్యదర్శిగా యశ్వంత్ నియామకమయ్యారు.ఈ మేరకు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో పెద్దేముల్ గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన భాస్కర్ గౌడ్ పరిగి నియోజక వర్గంలోని సయ్యద్ మల్కాపూర్ గ్రామానికి బదిలీపై వెళ్ళారు.

ప్రత్యేకాధికారిగా శంకర్ నాయక్ బాధ్యతలు

బంట్వారం, జూలై 5: మండల పరిషత్ పాలక మండలి పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం మండల పరిషత్‌కు డీఎఈవో శం కర్ నాయక్‌ను నియమించగా, శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పదవీ బా ధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన స్థానిక సిబ్బందితో వివిధ సమస్యలపై చర్చించారు. అనంతరం ఎంపీడీవో రాములు ఆయనను సన్మానించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలను ప్రత్యే కాధికారి సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రాములు, సూపరింటెండెంట్ సుశీల్ కుమార్ షిండే ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962